**గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్.బి. శివ శంకర్ రావుఐ.ఎ.నెంబర్.2 మరియు 3/2018 మరియు క్రిమినల్ అప్పీలు నెంబరు.1155/2015 ఉమ్మడి తీర్పు:-**

17-11-2015న, ప్రాజ్ఞులు అదనపు మెట్రోపాలిటన్ సెషన్సు న్యాయమూర్తి, *మతపరమైన నేరములు* కేసుల విచారణ-కం-VII అదనపు మెట్రోపాలిటన్ సెషన్సు న్యాయమూర్తి హైదరాబాద్ క్రిమినల్ అప్పీలు నెంబరు. 465/2013లో దోషిగా నిర్ణయించిన తీర్పును రద్దు చేయుటకు, మరియు నెగోషియల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టము, సెక్షన్ 138 (క్లుప్తంగా చట్టము) క్రింద నేరములను  రాజీపడుటకు అనుమతికోరుతూ, వాస్తవ – దరఖాస్తుదారుడు ఐ.ఎ.నెంబరు. 2 మరియు 3 లను దాఖలు చేసెను.

2. క్రిమినల్ అప్పీలు నెంబరు.465/2013లో 17-11-2015న ప్రాజ్ఞులు మతపరమైన నేరముల కేసులు, అదనపు మెట్రోపాలిటన్ సెషన్సు న్యాయమూర్తి,VII అదనపు మెట్రోపాలిటన్ సెషన్సు న్యాయమూర్తి, హైదరాబాద్, జారీ చేసిన  తీర్పు కు వ్యతిరేకంగా క్రిమినల్ అప్పీలు నిర్వహించబడినది. ప్రశ్నలో ఉన్న, రూ.2,50,000/- మొత్తమునకు సంబంధించిన మూడు చెక్కుల తిరస్కరణ, చట్టములోని సెక్షన్ 138 క్రింద శిక్షింపతగు నేరము, సి.సి.నెం.424/2009 ద్వారా, ఒక ప్రవేటు ఫిర్యాదు యొక్క ఫలితము ఈ క్రిమినల్ కేసులో ఉంది.విచారణ కోర్టు 16-04-2013 తీర్పు ద్వారా నిందితుని నిరపరాధిగా ప్రకటించినది.క్రింది అప్పీలు కోర్టు పేరొన్న నిరపరాధియను తీర్పును తలక్రిందులు  చేసెను మరియు అతనిని,  పైన పేర్కొన్న  అపరాధమును దోషిగా తీర్పు చెప్పెను, మరియు దోషిగా

నిర్ధారించి, ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షను విధించెను మరియు రూ.2,50,000/- జరిమానా చెల్లించవలెనని, అందులో నుండి నష్టపరిహారముగా, ఫిర్యాదికి రూ.2,45,000/- లు ఇచ్చెను రెండు నెలలలో జరిమానా చెల్లించని ఎడల మూడు నెలల జైలు శిక్ష విధించెను. ప్రస్తుత అప్పీలు, 17-11-2015 నాటి దిగువ అప్పీలు కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా వచ్చినది.

3. అప్పీలు పెండింగులో ఉండగా, నేరమును రాజీచేయుట కొరకు మరియు దోషిగా తీర్పును రద్దు చేయుటను *కోరుతూ, వాస్తవ* ఫిర్యాది-మొదటి ప్రతివాది, ఈ అప్పీలులో ఐ.నెం.లు 2 మరియు3/2018లు దాఖలు చేయబడినది. వాస్తవ ఫిర్యాది మరియు అప్పీలుదారు హాజరైనారు, మరియు, కోర్టు వెలుపల పరిష్కరించుకొనుట వలన,నేరములపై *రాజీచేయుటకు* అనుమతిని అభ్యర్థించారు..

4. సుప్రీం కోర్టు యొక్క వక్తీకరణలు ప్రకారంగా 10% జరిమానా చెల్లించుటకు లోబడి రాజీ ఆమెదించవచ్చును మరియు,ప్రత్యేక పరిస్థితులకు లోబడి తగ్గించవల్సి ఉంటే కోర్టు వివేచన అనుమతించబడినది. ఖాతాలను సరిచూసుకొనుట ద్వారా సంబంధిత చెక్కు సొమ్మును కోర్టు వెలుపల పరిష్కరించుకొన్నట్లు కక్షిదారులు పేర్కొనెను.

5. ఆ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుంటే, ఈ కోర్టు 09.07.2018 నాటి 2018 నాటి ఐఎనో. 2 లోని డాకెట్ ఉత్తర్వు ద్వారా, సమ్మేళనం కోసం సంబంధిత చెక్కుల పరిధిలో ఉన్న మొత్తం మొత్తంలో 8% ప్రధాన న్యాయమూర్తి రిలీఫ్ ఫండ్ కు

విధించింది. 23.07.2018 నాటికి.

6. ప్రస్తుత అప్పీలులోని తేది.09-07-2018, ఐ.ఎ.నెం.2/2018లో డాకెట్ ఉత్తర్వుననుసరించి షరతులతో కూడిన ఉత్తర్వును అనుసరించి రాజీ ఫీజును చెల్లించుట వలన, అపరాధము నుండి విముక్తుడైనాడు మరియు నిందితుని నిరపరాధిగా ఈ క్రిమినల్ అప్పీలు అనుకూలంగా పరిష్కరించ బడినది. బెయిలు బాండ్లు రద్దు చేయబడినవి. ఫలితముగా, ఐ.ఎ.నెంబరు. 2 మరియు 3లు అనుకూలంగా స్వీకరించబడి, మరియు నేరము నుండి విముక్తి అనుమతించబడినది మరియు నేరము నుండి విముక్తి దృష్ట్యా, తేది.17-11-2015, క్రిమినల్ అప్పీలు నెంబరు.465/2013 లో క్రింది అప్పీలు కోర్టు యొక్క నేరము నిర్ధారించిన తీర్పును రద్దు చేయుచూ, నిందితుని నిరపరాధిగా పేర్కొనుచూ ప్రస్తుత అప్పీలును అనుకూలముగా పరిష్కరించుట ద్వారా, ఆక్రమంలో బెయిలు బాండ్లు వెనువెంటనే రద్దు చేయబడినవి. పర్యవసానంగా, పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే మూసివేయబడతాయి.

**డాక్టర్ బి. శివా శంకర రావు, న్యాయమూర్తి**
23.07.2018
ఎంవిఏ